గుండె నిండా శోకంతో పరీక్షకు హాజరు

- తండ్రి మరణాన్ని దిగమింగి పరీక్ష రాసిన విద్యార్థి

విద్యార్థి పుష్పతేజ

వల్లూరు : ఒకవైపు కన్నతండ్రి మరణం, మరోవైపు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.. ఆ విద్యార్థిని మనో వేదనకు గురి చేశాయి. తండ్రి మరణాన్ని భరిస్తూ.. దుఃఖాన్ని దిగమింగి ఆ విద్యార్థి పరీక్షకు హాజరయ్యాడు. ఈ సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలు.. ఆదర్శ పాఠశాలలో పుష్పతేజ పదో తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం పబ్లిక్ పరీక్షలు రాస్తున్నాడు. తన తండ్రి శివక్రీ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం శుక్రవారం రిమ్స్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఒక్కసారిగా గుండె పోటు వచ్చి శనివారం రోజు రాత్రి మృతిచెందారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంతోనే శనివారం ఉదయం ఆంగ్ల పరీక్షకు హాజరయ్యాడు. ఎంఇఒ లింగ్యమ్మ ఆదిఎగ్గి ధైర్యం చెప్పి పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చి పరీక్ష రాయించారు. పరీక్ష ముగించుకుని తండ్రికి అంత్యక్రియలు నిర్వహించారు.

నిరసనలపై ఉక్కుపాదం

జిల్లా పశుసంవర్థకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరుతూ చేపట్టిన శాంతియుత నిరసన ర్యాలీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వామపక్షాలు, అఖిలపక్షం, దళిత సంఘాలు శనివారం పట్టణంలోని ఎర్రముక్కపల్లెలోని ఓ లాడ్జి దగ్గర నుంచి కోటిరెడ్డి సర్కిల్ మీదుగా చేపట్టిన శాంతియుత ర్యాలీని హౌస్ అరెస్టులు, నిర్బంధాలు, అరెస్టులతో అడ్డుకుంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను లాడ్జి దగ్గర పోలీసులు అరెస్టు చేయడం, మిగిలిన వామపక్ష, అఖిలపక్ష, దళిత సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధించడం వంటి ఘటనలతో శాంతియుత ర్యాలీలను అడ్డుకున్నారు.

- డిడి అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ర్యాలీ
- హౌస్ అరెస్టులు, నిర్బంధాల మధ్య అడ్డంకులు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అరెస్టు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప అర్బన్

జిల్లాలో రాజ్యాంగ బద్ధమైన నిరసన హక్కు ఉల్లంఘనకు గురవుతోంది. ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని విమర్శల్ని నిజమని నిరూపణ చేస్తున్నారు. గత నెల 12న జిల్లా పశుసంవర్థకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్యకు గురికావడం చర్చనీయాంశంగా మారింది. హత్యకు ముందు డిడి అచ్చెన్న ముగ్గురు సహోద్యోగులతో తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడం, పోలీసులు ఫిర్యాదును నిర్లక్ష్యం వహించడం, అనంతర కాలంలో డిడి హత్యకు గురికావడం, ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యుల ఆమోదం లేకుండానే పోస్టుమార్టం చేయడం వంటి వరుస ఘటనలపై సందేహాలు వ్యక్తం కావడం తెలిసిందే. జిల్లాలోని వామపక్షాలు, అఖిలపక్షాలు, దళిత సంఘాలు శాంతియుత నిరసన ర్యాలీకి పిలుపునిచ్చాయి. ఇందుకు అనుగుణంగా కార్యాచరణను సైతం ప్రకటించడం తెలిసిందే. శనివారం ఉదయం నగరంలో తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా పశుసంవర్థక శాఖలోని ముగ్గురు ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలపై పారదర్శకంగా విచారణ చేపట్టాల్సిందిపోయి, రాజకీయంగా రాద్ధాంతం చేయడానికి ప్రభుత్వమే ఆస్కారాన్ని కలిగించడం వెనుక ఆంతర్యమేమిటనే సందేహాలకు తావిస్తోంది. రాజకీయంలేని సమస్యను రాద్ధాంతం చేయడానికి అవకాశం కల్పించడం స్వయంకృతపరాదమే అనుకోవాలి. రాష్ట్రంలో మైనార్టీలు, దళితులపై దాడులు పెచ్చుమీరుతున్నాయనే వాదన సమంజసమే అనిపించే భావనకు ఆస్కారాన్ని కల్పించడం స్వీయవినాశనమేనని సంగతిని గుర్తెరగాల్సి ఉంది.

అరెస్టయిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శితోపాటు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, సిపిఐ జిల్లా నగర కార్యదర్శులు చంద్ర, వెంకటశివ, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, మైనుద్దీన్, సిపిఎం నగర కమిటీ సభ్యులు ఓబులేసు, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్, జాతీయ నాయకులు బండి జకరయ్య ఉన్నారు. శాంతియుత ర్యాలీ అడ్డుకోవడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారించాలి : రామకృష్ణ

డాక్టర్ అచ్చెన్న ఎంతో నిజాయితీ పరుడని, ఆయన హత్యపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్చి 12న అచ్చెన్న కిడ్నాప్ అయిన వెంటనే, ఆయన కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోకపోవడం దారుణ మన్నారు. రాష్ట్రంలో దళితులు, మైనార్టీలపైనా జరుగుతున్న అకృత్యాలపైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు బయలుదేరుతున్న అఖిలపక్ష నేతలను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. దళితులు, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాల్ని ఖండించటం నేరమా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ, పోలీసు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సొంత జిల్లాలో దళితులపై దాడులు జరిగినా ఇంతవరకు సిఎం జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం ఆయన చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. అఖిలపక్ష నాయకులను, దళిత సంఘాల నేతలను, వామపక్ష నేతలను కార్యకర్తలను పోలీసులు నిర్బంధించి హౌస్ అరెస్టులు, ఎక్కడికక్కడ నిర్బంధం చేసి కడపను పోలీసుల చేతుల్లోకి తీసుకున్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, రామమోహన్, కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం : సిపిఎం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, అఖిలపక్ష పార్టీలు, సంఘాలతో కలిసి డాక్టర్ అచ్చెన హత్య ఉదాంతంపై మానస ఇన్‌లో విలేకరుల సమావేశం నిర్వహిస్తుండగా పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కును హరించడమేనన్నారు. వైసిపి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి, బాధితులను భయభ్రాంతులకు గురి చేయటమేనని పేర్కొన్నారు. డాక్టర్ అచ్చెన్న హత్య ఉదాంతంపై జరుగుతున్న నిరసన, ఆందోళనలను హైకోర్టు సుమోటోగా స్వీకరించి సిట్టింగ్ జడ్జి విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తిరుమావళవన్

రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభలో మాట్లాడుతున్న విసికె జాతీయ అధ్యక్షులు డాక్టర్ తిరుమావళవన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నేడు భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని, రాజ్యాంగాన్ని రక్షించుకునే పరిస్థితి ఏర్పడిందని విసికె పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్ అన్నారు. శనివారం విడుదలై చిరుతైగల్ కట్చి (విసికె పార్టీ) ప్రథమ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని పట్టణంలోని బిటి కళాశాల గ్రౌండ్‌లో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమావళవన్ మాట్లాడుతూ కార్మికుల వ్యవసాయ, దళితుల, గిరిజనుల, మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసామని, కానీ నేడు వాటన్నిటికీ మించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని అనేటువంటి పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశాన్ని పాలిస్తున్న వాళ్లు ఇంత ప్రమాదకరమైన వ్యక్తులు కావడం వలనే మనం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. మనం కాపాడుకుంటున్న ప్రజాస్వామ్యం వెలుగులను ధ్వంసం చేస్తున్నారని, అంబేద్కర్ శ్రమించి రచించిన రాజ్యాంగం 70 సంవత్సరాలుగా కాపాడుకుంటున్న ప్రజాస్వామ్య విలువలను ఈ ఎనిమిది సంవత్సరాలలోనే వాళ్లు పూర్తిగా ధ్వంసం చేసే స్థాయికి దిగజారి పోయారని తెలిపారు. దేశాన్ని పరిపాలిస్తున్న వారు ఎవరు మనం అర్థం చేసుకొని ఒక అవగాహనకు రావాలన్నారు. ఈ దేశాన్ని బిజెపి పరిపాలిస్తుందని అందరూ అనుకుంటున్నారు. విభజన హామీలను గాలికొదిలేసి, నిధుల కేటాయింపులో మొండిచేయి చూపి ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బిజెపిని 2024 ఎన్నికల్లో పాతాలంలోకి తొక్కేయాల్సిన అవసరం ఉందని, ఆ వైపుగా ప్రజల్ని చైతన్యవంతం చేయడానికే రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశాన్ని పాతాళానికి తొక్కి మూడు వేల సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లి మనువాద పరిపాలన మనపై రుద్దటానికి మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. ఈ సమాజంలో కులాధిపత్యాన్ని బ్రాహ్మణ ఆధిపత్యాన్ని, అగ్రకుల ఆతిపత్యాన్ని తెచ్చి అణగారిన కులాలను అణగదొక్కి శ్రామిక లోకాలను తుంగలో తొక్కేసి దానిపై అంబానీ, అదానీ జెండా ఎగరేసి కార్పొరేట్ మతోన్మాదం సృష్టించడానికి మోడీ కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి మోడీకి ఈ దేశాన్ని పరిపాలించే అర్హత లేదని తెలిపారు. ప్రజలందరికీ సమాన అవకాశాలను, సమాన గౌరవాన్ని, మానవ హక్కులను ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దుచేసి మళ్ళీ మనుస్మృతిని భారత రాజ్యాంగంగా తీసుకొచ్చి చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు చేయాలని బిజెపి కుటిల యత్నం చేస్తోందన్నారు. సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల లక్ష్యంగా దాడులు, దౌర్జన్యాల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యం బదులు, రాజారెడ్డి రాజ్యం అనుసరిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ నియంతలా వివరిస్తూ పేదల లక్ష్యంగా దళితులపై దాడులు చేస్తు న్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిలుగా ప్రజాయుద్ధ నౌక గద్దర్, కర్ణాటక మాజీ స్పీకర్, శ్రీనివాసపురం ఎమ్మెల్యే రమేష్ కుమార్, వికెసి పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జులు బాల సింగం, ఎపి రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, వికెసి పార్టీ ఎమ్మెల్యేలు బాలాజీ, మహమ్మద్ షాన్వాజ్, వికెసి పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్ పాల్గొన్నారు.

'ముదివేడు' నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

సమస్య పరిష్కారమయ్యే వరకూ పోరాడుదాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కురబలకోట

ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా, కాలయాపన చేయడమే కాకుండా కాంట్రాక్టర్లకు వంతపాడటం ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం ముదివేడు రిజర్వాయర్‌ను సందర్శించి, ముంపు గ్రామాలైన శీతివారిపల్లి, కొత్తపల్లి, చౌటకుంటపల్లి ప్రజలను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ అవసరాలకు భూములను తీసుకున్నప్పుడు గ్రామసభలు జరిపి, నోటీసులు అందించి, అందరూ ఆమోదించిన అనంతరం అవార్డు ప్రకటించి, నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. తర్వాత నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. నిబంధనలను ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.12 లక్షలు ఇస్తామని నోటిమాట ద్వారా చెప్పడం దుర్మార్గమన్నారు. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు ఎకరాకు రూ.40 లక్షల పరిహారం, ఇంటికొక ఉద్యోగం, భూమిలేని కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు గ్రామాలు పూర్తిగా మునిగిపోయి కనుమరుగవుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు భరోసా ఇవ్వకపోవడం అత్యంత హేయమన్నారు. రిజర్వాయర్ ముంపు బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, భూమికి ప్రత్యామ్నాయ భూమి చూపించాలని, ఎకరాకు రూ.40 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో చేసిన చట్టాలు కాపాడాల్సిన స్థానిక పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ద్వారకనాథ్‌రెడ్డిలు ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేసేంత వరకూ నిర్వాసితులతో కలసి పోరా డుతామని హెచ్చరించారు. అధికారులు పక్షపాత ధోరణి వదలి నిర్వాసితులు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉద్యమం నిర్వహించినప్పుడే సమస్యలు పరిష్కారం అవు తాయని, అందుకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, నాయకులు అబ్బవరం రామాంజులు, ప్రభాకర్‌రెడ్డి, సిహెచ్.చంద్రశేఖర్, రవికుమార్, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లపై పీడీ యాక్ట్

స్మగ్లర్లు దస్తగిరిరెడ్డి, జాకీర్

కడప అర్బన్ : జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ పాల్పడుతున్న జాకీర్ దస్తగిరిరెడ్డిపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్పి అన్బురాజన్ తెలిపారు. 7, 8 ఏళ్లుగా మీరు ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు జాకీర్ పై 84 కేసులు, దస్తగిరి రెడ్డి పై 87 కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీరికి ఎపి, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అనేకమంది అంతర్జాతీయ ఎర్రచందన స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. కలెక్టర్ విజయరామరాజు ఉత్తర్వుల మేరకు పీడీ యాక్ట్ ప్రయోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సెంట్రల్ జైలు అధికారులకు సమాచారం అందజేశామని పేర్కొన్నారు.

ఆంగ్ల పరీక్షకు 139 మంది గైర్హాజర్

కడప అర్బన్ : పదవ తరగతి రీక్షలలో భాగంగా శనివారం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 27,336 మంది విద్యార్థుల పరీక్షలు రాయాల్సి ఉండగా 27,197 మంది హాజరయ్యారు. 139 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 49, డిఇఒ 8 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలంటి డీబార్ నమోదు కాలేదు.

కోనేరులో శ్రీరాముడికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

ధ్వజావరోహణంతో

ముగిసిన కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన వార్షిక బ్రహోత్సవాలు శనివారం రాత్రి ధ్వజావరోహణంతో ఘనంగా ముగిశాయి. రాత్రి 7 గంటల నుండి అర్చకులు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవనతం చేసి ధ్వజారోహణం నాడు ఆహ్వానించిన సకల దేవతలను సాగనంపారు. చివరిరోజైన ఉదయం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో 10వ రోజు ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9.00 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

జగన్ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్గించాలి

- పెద్ద దర్గాలో మాజీ మంత్రి చిన్న రాజప్ప ప్రార్థనలు

కడప అర్బన్ : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పెద్ద దర్గాను దర్శిం చుకోవడం అదృష్టంగా భావి స్తున్నారని, జగన్ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్గిం చాలని ప్రార్థించానని మాజీ మంత్రి చిన్న రాజప్ప అన్నారు. శనివారం అనంతపురంలో లోకేష్ యువ గళం పాదయాత్రలో పాల్గొని కడపకు వచ్చి పెద్ద దర్గాను దర్శించుకున్నారు. ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ ప్రకారం ఆహ్వానించి దర్గాలోని బజార్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన వెంట టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి హరి ప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను దర్గాను దర్శించుకున్నానని పేర్కొన్నారు.

ప్రాధాన్యత రంగాలకు పెద్దపీట : డిప్యూటీ సిఎం

కడప అర్బన్ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యం, ఆరోగ్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష పేర్కొన్నారు. శనివారం కడప నగరపాలక సంస్థ, ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రవీంద్ర నగర్ పరిధిలో మోచంపేట, మారుతీ నగర్ పరిధిలో, ఫక్కీరు పల్లె పరిధిలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్లు నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు అజమతుల్లా ఖాన్, బసవరాజు, షేక్ మహమ్మద్ షఫీ, పాకా సురేష్, నిరంజన్ రెడ్డి, కె. బాబు, రెడ్డి ప్రసాదు,జమాల్ బాషా, రామచంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ ఉమామహేశ్వరరావు, నాయకులు తోట కృష్ణ, జయచంద్ర రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

'పరీక్ష' కాలంలో అప్రకటిత విద్యుత్ కోతలు

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ఆందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి - కడప

ఎండాకాలం వచ్చిందంటే సరి విద్యుత్తు కోతలు విధిస్తూ ఉంటారు. అధికారికంగా విద్యుత్ కోతలు ప్రకటించక పోయినప్పటికీ.... విద్యుత్ శాఖ వారు వారి పని వారు చేసుకుంటూనే అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారు. కడప నగరంలో చాలా ప్రాంతాల్లో రోజుకు రెండు మూడు సార్లయినా విద్యుత్ కోత విధిస్తున్నారు. ఎండాకాలంలో విద్యుత్ కోతలు లేకున్నా అనధికారికంగా విధిస్తూనే ఉన్నారు. మార్చి, ఏప్రిల్ నెలలు వచ్చాయంటే విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి. ప్రస్తుతం పదవ తరగతి జరుగుతున్నాయి. మరో వైపు ఇతర పరీక్షలు రాసేందుకు విద్యార్థులు సిద్ధపడుతుంటారు. అసలే ఎండాకాలం ... ఒకటే ఉక్క పోత.. కరెంటు ఉంటే కానీ ఫ్యాను తిరగదు. పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులు బాగా చదువుకోవాలన్న వారికి కాస్త గాలి అవసరం. విద్యుత్ కోత కారణంగా ఫ్యాను ఆగిపోతే ఆ వేడికి ఉబ్బరానికి విద్యార్థులు చదువుకోలేరు. చదువుకున్నది గుర్తుపెట్టుకోలేరు. ఒకటే చికాకుగా ఉంటారు. ఇక సాయంత్రం రాత్రివేళలో అయితే చదువుకునేందుకు వెలుతురు ఎంతో అవసరం. వెలుతురు ఉండాలంటే కరెంటు ఉండాలి. కరెంటు లేకపోతే అంతా చీ0.ఎ2కటే. పరీక్షల సమయం కాబట్టి సెల్‌ఫోన్ లైటింగ్‌లో కానీ, టార్చ్ లైట్ వెలుతురులో కానీ చదువుకోవాల్సిన పరిస్థితి. నగరంలో రాజారెడ్డి వీధి, సీయోను పురము, హౌసింగ్ బోర్డు కాలనీ ఇలా చాలా ప్రాంతాలలో, జిల్లా వ్యాప్తంగా కూడా అనధికారికంగా విద్యుత్ కోతలు తప్పడం లేదు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం, మరికొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం, మరికొన్ని ప్రాంతాల్లో సాయంత్రం, మరికొన్ని ప్రాంతాల్లో రాత్రివేళ రోజూ ఏదో ఒక సమయంలో అరగంట నుంచి గంటపాటైన అనధికారికంగా విద్యుత్ కోతలు తప్పడం లేదు. దీంతో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే సంవత్సరమంతా చదివిన దానికి పరీక్షలో బాగా రాస్తేనే మంచి ఫలితం వస్తుంది. పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలంటే మంచిగా చదవాలి మంచిగా చదవాలంటే అందుకు తగ్గట్టుగా అన్ని సౌకర్యాలు ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం ఎంతో అవసరం అనే చెప్పవచ్చు ఈ వేసవిలో. అప్రకటిక విద్యుత్ కోతల వల్ల తమ పిల్లలు సక్రమంగా చదువుకోలేకపోతున్నారని పరీక్షలు ఎలా రాస్తారు అన్న ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు ఈ పరీక్షల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



పరీక్షల సమయంలోనైనా కోతలు నివారించాలి

సంవత్సరం అంతా కష్టపడి చదివిన దానికి ఫలితం రావాలంటే పరీక్షలు బాగా రాయాల్సి ఉంటుంది. పరీక్షలు బాగా రాయాలంటే అందుకు తగ్గట్టుగా చదువుకోవాలి. పరీక్షల సమయంలో కరెంటు కోతలు లేకుండా ఉండాలి. అనధికారికంగా ఎప్పుడు పడితే అప్పుడు అరగంట పాటు, ఎక్కువసేపు కరెంటు పోతూ ఉంటుంది. పరీక్షల సమయంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యుత్ కోతలు లేకుండా చూడాలి.

- మాధవి, విద్యార్థి తల్లి, కడప.

రాత్రిపూట కోతలొద్దు

పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా కూర్చొని చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని తల్లిదండ్రులుగా ఆరాట పడుతుంటాం. పరీక్షల సమయంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు లేకపోతే పిల్లలు ఆరుబయట లైట్ వేసుకొని ప్రశాంతంగా చదువుకునే అవకాశం ఉంటుంది. పొద్దున్నే పరీక్ష హాలుకు వెళ్లి బాగా పరీక్ష రాయగలరు. విద్యుత్ కోతల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

.- సత్యనారాయణ, పదవ తరగతి విద్యార్థిని తండ్రి, కడప.

అవాంఛనీయం

ప్రజాదృష్టి

జిల్లాలో వైసిపి నాయకులు శివాలెత్తిపోవడం పరిపాటిగా మారింది. బ్రహ్మంగారిమఠం తహశీల్దార్ అసైన్‌మెంట్ భూముల కేటాయింపుల్లో తన అనుచరులకు సమధిక వాటాను కేటాయించకపోవడమే తాజా దౌర్జన్యానికి కారణమని తెలుస్తోంది. గతేడాది అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే అనుచరులు కమిషనర్ కార్యాలయంలోకి చొరబడి గందరగోళం సృష్టించడం తెలిసిందే. బ్రహ్మంగారిమఠం మండల మెజిస్ట్రేట్ అసైన్‌మెంట్ భూముల కేటాయింపుల్లో తన అనుచరులకు అధిక వాటా లేదనే కారణంతో దాడి చేసిన తరహాలో బెదిరింపులకు పాల్పడడం శోచనీయం. ఎక్కడో పశ్చిమగోదావరి జిల్లా తహశీల్దార్ వనజాక్షిపై అక్కడి ఎమ్మెల్యే అనచరులు దాడి చేయడాన్ని అధికార వైసిపి ఉటంకించడం తెలిసిందే. మరి కడప, అన్నమయ్య జిల్లాలోని బ్రహ్మంగారిమఠం తహశీల్దార్‌పై బెదిరింపు, ముట్టడి తరహా ఘటనకు అధికార వైసిపి ఏమి సమాధానం చెబుతుందో చూడాలి. ఎవరు అధికారంలో ఉన్నా అధికారులపై దాడులకు పాల్పడడం దొందూదొందేననే నిరూపణ అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా పోలీసులు, రెవెన్యూ అధికారులపై తరుచుగా ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం పరిపాటిగా మారింది. ఎస్ఐ, సిఐ స్థాయి అధికారులనైతే బదిలీలు చేయించడం, రెవెన్యూ అధికారులైతే వారిపై బెదిరింపులు, దాడికి పాల్పడినంత పనిచేసి బెదరగొట్టడం తరుచుగా జరుగుతోంది. ఇటువంటి దురాగతాలకు ఫుల్‌స్టాఫ్ పెట్టాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు విధులు సక్రమంగా నిర్వర్తించే అధికారులపై చెలరేగిపోవడం ఆందోళనకరం. రాజకీయ పార్టీలు అధికారులతో ఎలా పనిచేయించుకోవాలో స్థానిక నాయకత్వానికి శిక్షణ ఇవ్వవలిసిన అవసరం ఉంది. లేనిపక్షంలో సమాజంలో నైతిక విలువలు కనుచూపు మేరలో కనిపించే అవకాశమే లేకుండా పోయే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. ఫలితంగా వ్యవస్థలు అద్వానంగా మారిపోయే అవకాశం ఉంది. నైతిక విలువల విధ్వంసక ప్రభావం రాజకీయ పార్టీల న్నింటిపైనాపడే అవకాశం ఉంది. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న సంగతిని గుర్తెరగాలి. రాజకీయ పార్టీల సంగతి ఎలా ఉన్నా, జిల్లాలోని గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, ఎన్‌జిఒ అసోసియేషన్స్ ఏమి చేస్తున్నాయో తెలియడం లేదనే విమర్శ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతేడాది రాయచోటి మున్సిపల్ కమిషనర్, తాజాగా బ్రహ్మంగారిమఠం తహశీల్దార్ వంతైతే, రేపు మీ వంతు అనే సంగతిని అసోసియేషన్ నాయకులు గుర్తించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులపై జరుగుతున్న బెదిరింపులు, ముట్టడి, దాడుల తరహా ఘటనలపై నోరు విప్ప కపోవడం లేదు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు వ్యవస్థలపై పట్టు కలిగి ఉండడం వల్లే ఇటువంటి బెదిరింపుల తరహా ఘటనలు చోటుచేసుకుంటున్నాయనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు, పౌరసమాజం, మేధావులు, అధికారులు, ప్రజలు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాట్లాడుతున్న కెవిపిఎస్ పట్టణ నాయకులు సగిలి రాయప్ప

సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధి చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-బద్వేలు

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులుతో రాష్ట్ర ప్రభుత్వం దళితవాడలను అభివృద్ధి చేయాలని కెవిపిఎస్ పట్టణ నాయకులు సగిలి రాయప్ప పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనంలో సుందరయ్య కాలనీ కెపిఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముడియం నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలో అభివృద్ధి పనులు చేయకుండా నవరత్నాలకు దారి మళ్లించడం సరైంది కాదని వాపోయారు. పట్టణంలోని దళిత వాడల్లో దళితులు నివసించే చోట మౌలిక వసతులు లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికి దళితవాడల్లో మంచినీటి సమస్య, సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, మరుగుదొడ్లు, వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు రాజగోపాల్, బాలమ్మ, వెంకటేష్, లక్ష్మీదేవి, పద్మ, రామయ్య, సుబ్బరాయుడు, సుబ్బయ్య మాలకొండయ్య, రామయ్య, ప్రసాద్, వెంకటసుబ్బయ్య, నాగరాజు, మహేష్, చిన్న గురవయ్య, వెంకట సుబ్బమ్మ ,రమణయ్య, చిరంజీవి, నాగయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

అనాథ మహిళకు అంత్యక్రియలు

ప్రజాశక్తి- జమ్మలమడుగు

మహిళ పాడె మోస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మండలంలోని మోరగుడి శ్రీరాముల పేటకు చెందిన చౌడం నారమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు మై ఐ హెల్ప్ యు ఫౌండేషన్. చైర్మన్ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ఆమె అంత్యక్రియలకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వాలంటీర్ మై ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ను సంప్రదించారన్నారు. శనివారం ఉదయం హిందూ శ్మశానంలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించామన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేతనందిస్తున్న భాస్కర్(కానిస్టేబుల్) సుబ్బయ్య (స్కూటర్ మెకానిక్), కే సుమన్ బాబు, సుభహాన్ , ఓబులేసు, సుబ్బయ్యకు మై ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణరావు ధన్యవాదాలు తెలిపారు. దాతలు శ్రీ అమ్మ శర్మాలయంలోని వృద్ధులకు సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ కిషోర్

కొనసాగుతున్న ఉచిత మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పట్టణంలోని పాత జూనియర్ కళాశాల నాలుగు రోడ్ల కూడలిలో 4వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఏర్పాటు చేసిన డాక్టర్ ఇసి గంగిరెడ్డి చలివేంద్రంలో 4వరోజు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మజ్జిగ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పులివెందుల ఆర్‌టిసి బస్టాండ్ వద్ద 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం రెండో రోజు విశేష స్పందన లభించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్ రెడ్డి సౌజన్యంతో డాక్టర్ ఈ.సి.గంగిరెడ్డి మజ్జిగ చలివేంద్రం లకు విశేషణ స్పందన లభించింది అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మజ్జిగ చలివేంద్రాలు ఎండ తీవ్రత తగ్గేవరకు కొనసాగిస్తామన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

పులివెందుల పట్టణ, రూరల్, లింగాల మండలాలోని విద్యుత్ వినియోగదారులు తమ నివాస, వ్యవసాయ బోర్లకు ఉన్న విద్యుత్ సర్వీసులపై ఉన్న బకాయిలు ఏ మాత్రం ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించి , తగిన రశీదు పొందాలని ఎఇ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ బిల్లుల గురించి ఎటువంటి అనుమానం ఉంటే 9440811935, 9440814266, 9440811934లలో సంప్రదించాలన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో టెక్నికల్ అసిస్టెంట్‌కు గాయాలు

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

పోరుమామిళ్లలోని రంపాడు రోడ్డులో ద్విచక్ర వానం నుంచి కింద పడి టెక్నికల్ అసిస్టెంట్ ఓబులాపురం కరుణాకర్‌కు గాయాలయ్యాయి. కాశినాయన మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో విధులు ముగించుకుని అధికారుల సూచనల మేరకు శనివారం కడప డ్వామా కార్యాలయంలో పని నిమిత్తమై ద్విచక్ర వాహనంలో నరసాపురం నుండి బయలుదేరారు. రెడ్డికొట్టాల మీదుగా పోరుమామిళ్లకి వస్తున్న సందర్భంలో కళ్ళు తిరిగి, స్పృహ కోల్పోయి ద్విచక్ర వాహనం నుంచి కిందపడ్డారు. స్థానికులు ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా ఆయన ఎడమ కాలికి గాయమైనట్లు వైద్యులు గుర్తించి చికిత్స అందించారు.

విద్యుదాఘాతంతో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ముద్దనూరు

విద్యుదాఘాతంతో గాయపడి వ్యక్తి మృతిచెందాడు. సిఐ సురేష్‌బాబు వివరాల మేరకు.. మండలంలోని రాజుల గురువాయపల్లెకు చెందిన శివానందరెడ్డి, రాజుల శివ పవన్‌కుమార్‌రెడ్డి జనవరి 30న శనిగలు ఆడించే మిషన్‌కు దారి చూపడానికి చిన్నదుద్యాల గ్రామ పొలం మీదుగా వెళుతున్నారు. గ్రామ వద్ద గంగాధర్‌రెడ్డి అనే వ్యక్తి తన పొలానికి విద్యుత్ తీగలు ఏర్పాటు చేశాడు. గమనించని శివానందరెడ్డి విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

తరిగిపోతున్న 'అప్రోచ్ రోడ్డు' గ్రావెల్

- టిప్పర్, జెసిబి సాయంతో తరలింపు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్

మట్టి కోతకు గురైన అప్రోచ్‌రోడ్డు

జమ్మలమడుగు - ముద్దనూరు ప్రధాన రహదారి పెన్నానది వంతెన పక్కన గల అప్రోచ్ రోడ్డు గ్రావెల్ రోజు రోజుకూ తరిగిపోతోంది. దీంతో ప్రజల రాకపోకలు అంత రాయం ఏర్పడనుంది. 2021 నవంబరులో అధిక వర్షాల వల్ల మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీరు వదలడంతో పెన్నానదిపై గల వంతెన ఒక స్తంభం కుంగిపోయింది. అప్పట్లో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. అదే సమయంలో ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా ఆర్అండ్‌బి జాతీయ అధికారులు పాత రోడ్డు తెగిపోయిన చోట తాత్కాలికంగా గ్రావెల్‌తో అప్రోచ్ రోడ్డును వేశారు. 2023 ఫిబ్రవరి వరకు (వంతెన అందుబాటులోకి వచ్చే వరకు) జమ్మలమడుగు -ముద్దనూరుకు రాకపోకలు ఈ అప్రోచ్ రోడ్డుపైనే జరిగేవి. వారం, పది రోజుల నుంచి జెసిబి సాయంతో అప్రోచ్ రోడ్డు గ్రావెల్‌ను ట్రాక్టర్, టిప్పర్లలో తరలిస్తున్నారు. పెన్నానది అవతలి వైపునున్న 16 గ్రామాల, పట్టణ ప్రజలు రోడ్డు మట్టిని ఎందుకు తరలిస్తున్నారో అర్థం కాక తలలు పట్టుకుం టున్నారు. విలువైన గ్రావెల్‌ను ప్రభుత్వ కార్యాలయాలకు కానీ, వంతెన కింది భాగంలోని గుంతలను పూడ్చడానికి కానీ ఉపయోగి స్తున్నారంటే ప్రయోజనకంగా ఉంటుంది పేర్కొన్నారు. వాస్తవానికి ఆ మట్టిని కొందరు వారి స్థలాల ఎత్తు పెంచుకునేందుకు తోలు కోవడం గమనార్హం. గూడెం చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, బి.ఆర్.కొట్టాల, ఒంటిమిద్దె, గండికోట, పొన్నతోట గ్రామాల వారు అప్రోచ్ రోడ్డు మీద కొందరు పట్టణానికి వచ్చేవారు. అదే రోడ్డుపై కొంతమంది రజకులు వచ్చి తమ వృత్తిని చేసుకొని వెళ్లేవారు. ప్రస్తుతం అప్రోచ్ రోడ్డు గ్రావెల్ తొలగిస్తూ ఉండటంతో భిన్నాబి .ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పెద్దలు, ఉన్నత అధికారుల ఆదేశాలు లేకుండా పట్టపగలే తొలగించారనే వాదన కూడా బలంగా వినపడుతోంది.

అప్రోచ్ రోడ్డును తొలగించమని చెప్పాం

వంతెన ఏర్పాటు చేశాక పాత రోడ్డును తెగినచోట వేసిన అప్రోచ్ రోడ్డు, మట్టిని పూర్తిగా తొలగించమని చెప్పాం. తొలగించకుండా అలానే ఉంచినట్లయితే మైలవరం జలాశయం నుంచి పెన్నాకు నీరు ఎక్కువ వదిలినప్పుడు గ్రావెల్ ఉన్న చోట తెగి మళ్లీ వంతెన పిల్లర్ల వద్ద ఇసుక కోసుకుపోయే ప్రమాదం ఉంది. అదే పాత రోడ్డును పూర్తిగా తొలగిస్తే వచ్చిన నీరు వచ్చినట్లు సాఫీగా పోతాయి. కాంట్రాక్టర్‌కు పూర్తిగా తొలగించమని చెప్పాం.

-సురేంద్రకుమార్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎఇఇ, జమ్మలమడుగు.

సంతృప్తి చెందితేనే ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజల గురించి నిరంతరం ఆలోచించే నేత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, వైసిపి పాలనపై సంసృప్తి చెందితేనే ఆశీర్వదించాలని స్థానిక శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని 28వ వార్డు లో మునెయ్యకొట్టాలు ప్రాంతంలో పార్టీ నాయకులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజామద్దతు కోసం 5 ప్రశ్నలను అడిగి సమా ధానాలను రాబట్టి ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేశారు. కరపత్రాన్ని వారికి అందచేశారు. ఇంతకు ముందు పాలనతో పోల్చుకుంటే జగనన్న పరిపాలనలో మీకుటుంబానికి మేలు జరిగిందా లేదా , పింఛను, అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలపై ఆరా తీశారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటిగా తలుపునకు సిఎం వైఎస్ జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్ అతికించేందుకు అతికించారు. మొబైల్ ఫోన్‌కు స్టికర్‌ను అతికించి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇంటా వైఎస్ జగన్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపి 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. మిస్డ్ కాల్ ఇచ్చిన నిముషంలోపే కృతజ్ఞతలు తెలియచేస్తూ సీఎం జగన్ సందేశంతో కూడిన ఐవిఆర్ఎస్ కాల్ రావడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి, వైసిపిరాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పాతకోట వంశీధర్‌రెడ్డి, భూమిరెడ్డి శౌరీ సుభాష్ రెడ్డి, ప్రభావతి, పద్మావతి, రామాంజనే యులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ముద్దనూరు :** మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే పోస్టర్లను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గురప్ప, వైసిపినాయకులు డాక్టర్ నవజ్యోత్ రెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ సుమంత్ యాదవ్, ఎంపిటిసిలు ఇంద్రాణి, రమేష్ పాల్గొన్నారు. కొసినేపల్లెలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలరెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **కలసపాడు:** మహానంది పల్లి గ్రామ పంచాయతీలోని మహబూబ్ నగర్ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, మామిళ్లపల్లి బూత్‌కన్వీనర్, గృహ రథసారధులు పాల్గొన్నారు. ఖాజీపేట : స్థానిక అగ్రహారంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు కొత్తపేట గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, శివ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్:** మున్సిపాలిటీలోని 17వ వార్డులో శనివారం కన్వీనర్, వైసిపి నాయకులు రంగాపురం మధు ఆధర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. వార్డుల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించి, గత ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వం ఏమి చేసిందో, ప్రజలు ఎంత లబ్ధి పొందారో వారికి వివరించారు. కార్యక్రమంలో వాలంటరీలు, గృహ సారధులు భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు

మార్గదర్శిపై వేధింపులు కక్ష సాధింపే

- పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

విశ్వసనీయతకు, నమ్మకానికి మారుపేరు మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థ అని, అలాంటి సంస్థలపై ప్రభుత్వం కక్షకట్టి సిఐడి చేత దర్యాప్తు చేయించడంతోపాటు మేనేజర్లను, ఆడిటర్లను అరెస్టు చేయడం దుర్మార్గ చర్య అని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పొదుపుతో పాటు తక్కువ వడ్డీకి నిధులు పొందేందుకు చిట్ ఫండ్ పరిశ్రమ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ రంగంలో దేశంలోనే అతిపెద్ద విశ్వసనీయ చరిత్ర కలిగిన సంస్థ మార్గదర్శి అన్నారు. 1962లో ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 2 లక్షల వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందిస్తోందని చెప్పారు. దాదాపు 3 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించిందన్నారు. ప్రభుత్వానికి రూ.1325 కోట్లు పన్ను చెల్లించడంతో పాటు సామాజిక బాధ్యత కింద రూజ 18 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. మార్గదర్శి చిట్‌ఫండ్ సమాజానికి నిజంగానే మార్గదర్శిగా పని చేస్తోందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపైనా, కార్యక్రమాలపైనా వాస్తవ వార్తలను జీర్ణించుకోలేకనే రామోజీరావు ఛైర్మన్‌గా ఉన్న మార్గదర్శి చిట్‌ఫండ్‌పై అక్రమ కేసులు బనాయించడం, వేధించడం దుర్మార్గం తప్ప మరొకటి లేదన్నారు. అత్త మీది కోపం దుత్త మీద చూపించినట్లు ఉందని వైసిపి వాలకం అన్నారు. ఎసిబి, పిసిబి, జెసిబి లాంటి దుష్ట సంస్కృతితో ఇప్పటికే అమర్ రాజా లాంటి పరిశ్రమలు పక్కా రాష్ట్రాలకు తరలి పోయినట్లు చెప్పారు. కొత్త పరిశ్రమలు తెప్పించకుండా ఉన్న పరిశ్రమలను వేధించడం గర్హనీయమని చెప్పారు. మార్గదర్శికి సంబంధించి అటు రూ.2 లక్షల మంది వినియోగదారులు, ఇటు యాజమాన్యం, సిబ్బంది బాగుండగా మధ్యలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో చెప్పాలని తులసిరెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపులను ప్రజలు హర్షించరని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థపై కక్ష సాధింపు, వేధింపులు ప్రభుత్వం మానుకోవాలని సూచించారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయాలి

వల్లూరు : అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని మల్లేశ్వరి అన్నారు. శనివారం మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ఇమ్యునైజేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎఎన్ఎంలతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా చిన్నారులకు టీకాలు వేయాలని, గర్భిణులకు ఐరన్ మా త్రలు అందించాలని సూచి ంచారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఫ ణీంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

కడప : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు టైలరింగ్‌లో 30 రోజులపాటు, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్‌లో 30 రోజుల పాటు, జ్యూట్ బ్యాగ్స్ తయారీలో 13 రోజులపాటు, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయస్సు గల గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు పైన తెలిపిన కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తి గలవారు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9440905478, 6302833546లలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈనెల 19 నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S. No. 784/2021

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Chennur Branch, Chennur Mandal, Kadapa District. ...Plaintiff

And

1) Kesu Venkata Chalama Reddy, S/o. K. Krishna Reddy, Hindu, aged about 46 years, Agriculture, residing at D.No. 1/4, Upparapalli Village & Post, Chennur Mandal, Kadapa District.
2) Gajulapalli RamaKotiReddy, S/o.G. Jayarami Reddy, Hindu, aged about 51 years, Agriculture/ Business, residing at D.No. 4/69, Upparapalli Village & Post, Chennur Mandal,Kadapa District. ...Defendants

NOTICE TO DEFENDANT NO.2

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.2 to appear on 11-04-2023 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
B. SYAM SUNDER
Advocate for Plaintiff, KADAPA.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: KADAPA
O.S.No. 1104/2021

M.Chalapathi Reddy and another. ...Plaintiffs

Vs

8. Muli Deepthi, W/o. Bandi Harsha Vardhan Reddy, aged 31 years, Private Employee, Peddadandluru (V), Jammalamadugu (M), Y.S.R.Kadapa Dist. A.P. ...Defendant No.8

NOTICE

8వ ప్రతివాది, మీ పైన మరియు 7 మంది మీద పై కోర్టులో దావా O.S.No.1104/2021గా వేసి, మీ దావా సమన్లు పంపగా తీసుకొననందున పై కోర్టులో మీరు 12.5. 2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణ వున్నఎడల తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI, M.Com., L.L.B.,
Advocate & Notary, KADAPA.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: KADAPA
I.A. No. 538/2021
In
O.S.No. 1104/2021

M.Chalapathi Reddy and another. ...Petitioner/Plaintiffs

Vs

8. Muli Deepthi, W/o. Bandi Harsha Vardhan Reddy, aged 31 years, Private Employee, Peddadandluru (V), Jammalamadugu (M), Y.S.R.Kadapa Dist. A.P. ...Respondent/Defendant No.8

NOTICE

8వ ప్రతివాది, మీ పైన మరియు 7 మంది మీద పై కోర్టులో భాగపరిష్కారములు గురించి పై కేసులో దావా దాఖలు చేసి, O.S.No.1104/2021గా వుండి I.A.No. 538/2021లో ఇంజెక్షన్ కోరుచు పై పిటిషను వేసి, నోటీసు పంపగా తీసుకొననందున మీరు పై కోర్టులో 12.5.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI, M.Com.,L.L.B.,
Advocate & Notary, KADAPA.

గర్భిణులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మానవత సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు బ్రెడ్లు, అరటిపండ్లు, బిస్కెట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు లక్ష్మిప్రియ మాట్లాడుతూ మానవత సంస్థ వారు గర్భిణులకు పండ్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ డి.వి. కొండారెడ్డి, కుటుంబ సభ్యులు ఎ.వి. గోపాలరెడ్డి, జి చంద్ర శేఖరరెడ్డి, నారాయణరెడ్డి, బండి శివరామిరెడ్డి, నంబూరి సుబ్బారాయుడు, విజయభాస్కర్‌రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మునిరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రమేష్ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్

- కుళ్లిన పేగును వెలికి తీసిన వైద్యులు

ప్రజాశక్తి- జమ్మలమడుగు

రోగి కడుపు నుంచి వైద్యులు వెలికి తీసిన కుళ్లిన పేగు

పట్టణంలోని రమేష్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలను కాపాడారు. శనివారం డాక్టర్. వి.కిరణ్ కుమార్ ఆపరేషన్ సంబంధించిన వివరాలు వెల్లడించారు. పెద్దముడియం మండలంలోని చిన్న పశువుల గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనే వ్యక్తి కడుపు నొప్పితో చాలా రోజుల నుంచి బాధపడుతూ ఉండడంతో తమ ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. పరీక్షలు నిమిత్తం మోహన్‌రెడ్డికి స్కానింగ్ చేయడంతో చిన్న పేగు రెండున్నర అడుగుల మేర లోపల కుళ్లిపోవడం గుర్తించామన్నారు. రోగికి మనోధైర్యం కల్పించి ఆపరేషన్ చేసి కుళ్లిపోయిన పేగును తొలగించామన్నారు. అలాగే తొలగించిన పేగు స్థానంలో మళ్లీ ఆరోగ్యకరమైన పేగులను అతికించామని తెలిపారు. ఆపరేషన్ చేసిన 7 రోజుల తర్వాత రోగి కోలుకొని ఆరోగ్యవంతుడిగా తిరిగి ఇంటికి వెళ్లారన్నారు. రోగి బంధువులు రమేష్ మల్టీ స్పెషాలిటీ వైద్యులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. రమేష్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించినప్పటి నుంచి ఇలాంటి శస్త్ర చికిత్సలు ఎన్నో చేసి ప్రజల మన్నలను పొందామన్నారు. జమ్మలమడుగు పరిసర ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ హాస్పిటల్ వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అత్యాధునిక పరికరాలతో మరెన్నో సదుపాయాలతో ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకే తాము రమేష్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఏర్పాటు చేశామన్నారు.

మామిడిలో ఫ్రూట్ కవర్లు తప్పకుండా పెట్టాలి

శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

మామిడిలో ఫ్రూట్ కవర్లు తప్పనిసరిగా రైతులు వాడాలని తిరుపతి నిమ్మ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులురెడ్డి సూచించారు. శనివారం ఉద్యానవనశాఖ అధికారి రెడ్డయ్యతో కలిసి వేంపల్లె, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లోని చీనీ, నిమ్మ, మామిడి తోటలను శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. అనంతరం పండ్ల తోటల రైతులకు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడ పురుగులు సోకకుండా మామిడి తోటలో కాయలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు తొడగాలని సూచించారు. ఈ కవర్ల లోపల నల్లటి కోటింగ్ ఉండడం ద్వారా సూర్య రశ్మి వల్ల కాయ పసుపు రంగులోకి మారుతుందని తెలిపారు. కాయలకు ఎటువంటి మచ్చలను నివారించవచ్చన్నారు. చీనీ, నిమ్మ తోటల్లో డ్రిప్ ద్వారా కేవలం 1-2 గంటల వరకు మాత్రమే నీటిని అందించాలని కోరారు. వేరు కుళ్లు సమస్య వల్ల చెట్లు ఎక్కువగా చని పోతున్నాయని కాబట్టి ట్రైకోడెర్మా, సిడోమోనాస్ లు 5 మీ.లీటర్ల చొప్పున లీట రు నీటికి కలిపి చెట్టు చుట్టూ తడిసేలాగా 10 లీటర్ల మేర పోయాలన్నారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె : స్థానిక 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా ఆదివారం వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ జెఇ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేంపల్లెలోని టీచర్స్ కాలనీ, లయన్స్ నగర్, రాజీవ్‌నగర్ కాలనీ, ఎన్‌టిఆర్ సర్కిల్, పులివెందుల రోడ్డు సాయి నగర్, పిరమిడ్ నగర్, చైతన్య స్కూల్, పాతపేట, అమ్మవారిశాలవీధి, ఎస్సీ కాలనీ, రెడ్డయ్య కాలనీ, గాజులపేట ప్రియా తోట, ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కెఎస్ఎన్ఆర్ ట్రోఫీ-2కె23 ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్‌డి కందుల చంద్ర ఓబుల్ రెడ్డి

కందుల గ్రూప్ విద్యా సంస్థల అధిపతి, మాజీ శాసన మండలి, శాసన సభ్యులు, ప్రముఖ పారి శ్రామికవేత్త, కీ.శే. కందుల శివానంద రెడ్డి 74వ జయంతి పురస్కరించుకుని, కళా శాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో శనివారం కెఎస్ ఎన్ఆర్ ట్రోఫీ 2కె23ని నిర్వహించారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని, గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని పేర్కొ న్నారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ క్రీడాంశల్లో రాయలసీమ నలు మూలల నుంచి వివిధ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు వేరు వేరు క్రీడలలో కనపడతారని చెప్పారు. ఈనెల 15 న తన తండ్రి 74 వ జయంతి సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్న విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కె.ఎల్.ఎమ్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు, కళాశాల స్పోర్ట్స్ క్లబ్ సమన్వయకర్త వంశీ నాయక్, నారా యణ, కెఎల్ఎం మహిళ కళాశాల ఫిజికల్ డైరక్టర్ గంగా దేవి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
S.O.P. No. 5/2023

1) Kesamreddy Raghunatha Reddy, S/o. Late K. Chinna Narayana Reddy, aged about 55 years, Hindu,
2) Kesamreddy Ravi Kumar Reddy, S/o. Late K. Chinna Narayana Reddy, aged 55 years, Hindu, No.1 and 2 are R/a. 1/13, Diguva Lingala Village, Lingala Mandalam, YSR Kadapa District, Andhra Pradesh.
3) Kesamreddy Raghavendra Reddy, S/o. Late K. Chinna Narayana Reddy, aged 22 years, Hindu, R/a. D.No.4/222, Super Bazar Road, Proddatur Town, YSR Kadapa District, Andhra Pradesh. ...Petitioners

Vs

NIL. ...Respondents

NOTICE

పిటిషనర్లు పై కోర్టులో షసన్ సర్టిఫికేటు గురించి తమ తండ్రి అయిన కేసంరెడ్డి చిన్ననారాయణరెడ్డి, తల్లి అయిన కేశం రెడ్డి రామలక్షుమ్మలు అపోలో ఆసుపత్రి ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్, చెన్నైలో షేర్లు కొని రైట్ 93, షేర్ సర్టిఫికేట్లు 30.08. 1993లో కొన్నారు. వారి చనిపోయినందున వారి కుమారులైన పిటిషనర్లు రావలసిన రూ.4,26,500 గురించి రిపోర్టు చేయగా వారు సక్షషన్ సర్టిఫికేటు కోర్టు నుంచి కొరి నందున పై కోర్టులో S.O.P.No.5/2023గా పిటిషనర్లు పిటిషనను పెట్టినందున ఎవరికైనా ఆక్షేపణ వున్నఎడల పై కోర్టులో 9.5.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI, M.Com.,L.L.B.,
Advocate & Notary,
KADAPA.